సిరియాపై ఇజ్రాయెల్ | వైమానిక దాడులు

దాడులపై స్పందించని హెచ్‌టీఎస్.. సిరియా ఆపద్ధర్మ ప్రధానిగా బషీర్

డమాస్కస్, డిసెంబర్ 10: తీవ్ర సంక్షోభం నెలకొని ఉన్న సిరియాపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఆకస్మికంగా దాడులకు దిగాయి. ఆ దేశ రాజధాని డమాస్కస్‌లో 25 కిలోమీటర్ల వరకు ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు చొచ్చుకు వచ్చాయని సిరియన్ ప్రతిపక్ష వార్ మానిటర్ మంగళవారం తెలిపింది. అయితే ఈ ఆరోపణలను ఇజ్రాయెల్ ఖండించింది. అసోసియేట్ ప్రెస్ తెలిపిన వివరాల ప్రకారం సిరియా నగరం, సబర్బన్ ప్రాంతాల్లో భారీ యెత్తున వైమానిక దాడులు జరిగాయి. సిరియా గగనతలంలో మిస్సైల్ లాంచర్లు, హెలికాప్టర్లు చక్కర్లు కొడుతున్న దృశ్యాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ దాడులపై తిరుగుబాటుకు నేతృత్వం వహించి సిరియాను ఆక్రమించుకున్న హయత్ తాహిర్ అల్ షామ్ (హెచ్‌టీఎస్) ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇప్పటికే సిరియాలోని సుమారు 400 కిలోమీటర్ల పరిధిలోని బఫర్‌జోన్ గోలన్ హైట్స్‌ను ఇజ్రాయెల్ దళాలు ఆదివారం స్వాధీనం చేసుకున్నాయి. సిరియా అతి వాదుల పాలనలోకి వెళ్లనున్నందున ముందు జాగ్రత్త చర్యగా ఆ దేశంలోని రసాయన ఆయుధగారాలు, భారీ ఆయుధ స్థావరాలపై దాడులు చేసినట్టు ఇజ్రాయెల్ తెలిపింది.

ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ధ్వంసమైన సిరియాలోని ఓ నౌకా స్థావరం

రెబల్స్ తాత్కాలిక ప్రభుత్వం

అధికారాన్ని కైవసం చేసుకున్న సిరియన్ తిరుగుబాటుదారులు తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఆపద్ధర్మ ప్రధాన మంత్రిగా మహమ్మద్ అల్ బషీర్ పేరును ఖరారు చేశారు. ఈ తాత్కాలిక ప్రభుత్వం మార్చి 1 వరకు అధికారంలో ఉంటుందని దేశ అధికారిక టెలివిజన్ టెలిగ్రామ్ అకౌంట్‌లో ప్రకటించారు. ఇంతకుముందు వాయువ్య సిరియా, ఐడ్లిబ్‌లోని కొన్ని ప్రాంతాలను పాలించిన హయత్ తహ్‌రిర్ అల్ షామ్(హెచ్‌టీఎస్) ప్రభుత్వాధినేతగా వ్యవహరించారు.

'మానవ వధశాల'లో దారుణ పరిస్థితులు

అసద్ పాలన నుంచి విముక్తి లభించడంతో సంబరాలు చేసుకుంటున్న సిరియా ప్రజలు.. సైద్నాయ జైలులోని దారుణ పరిస్థితులు చూసి చలించిపోయారు. అసద్ పాలనను వ్యతిరేకించేవారిని 'మానవ వధశాల'గా పిలిచే ఈ జైలులో బంధించే వారు. కనీసం కిటికీలు కూడా లేని చిన్న చిన్న గదుల్లో పదుల సంఖ్యలో ఖైదీలను పెట్టి హింసించేవారు. అసద్‌ను వ్యతిరేకించిన వేలాది మంది సిరియన్లు కనిపించకుండా పోయారు. వీరిని వెతుక్కుంటూ బంధువులు సైద్నాయ జైలులోకి చొచ్చుకెళ్లారు. తిరుగుబాటుదారులు అడ్డుకున్నా లెక్కచేయకుండా వెళ్లి బందీలుగా ఉన్న వారిని విడిపించారు. అనేక ఏండ్ల తర్వాత తమ ఆత్మీయులను చూసుకొని కన్నీరు పెట్టుకున్నారు. ఈ జైలులో భూగర్భంలో ఐదు అంతస్థులు ఉన్న అండర్‌గ్రౌండ్ జైలు కూడా ఉంది. అసద్ వ్యతిరేకులను ఇక్కడికి తీసుకొచ్చి విద్యుత్తు షాక్ ఇవ్వడంతో పాటు దారుణంగా హింసించే వారని చెప్తున్నారు. ఈ జైలులో 2011 నుంచి 2016 మధ్య 13 వేల మంది సిరియన్లను ప్రభుత్వ బలగాలు రహస్యంగా హతమార్చాయని మానవ హక్కుల సంస్థలు చెప్తున్నాయి.

జడ్జి విద్వేష పూరిత ప్రసంగం?

అలహాబాద్ హైకోర్టును నివేదిక కోరిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ/లక్నో, డిసెంబర్ 10: విశ్వ హిందూ పరిషత్ నిర్వహించిన ఒక కార్యక్రమంలో న్యాయ నైతికతను ఉల్లంఘించి జడ్జి శేఖర్ కుమార్ యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ వచ్చిన ఆరోపణలపై నివేదిక పంపాలని అలహాబాద్ హైకోర్టుకు సుప్రీం కోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. విద్వేషపూరిత ప్రసంగం చేసిన జడ్జిపై అభిశంసన తీర్మానం పెట్టాలని రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ డిమాండ్ చేశారు. డిసెంబర్ 8న వీహెచ్‌పీ యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో జడ్జి శేఖర్ కుమార్ మాట్లాడారు. సామాజిక సామరస్యం, లౌకిక వాదం, లింగ సమానతను ప్రోత్సహించడమే యూనిఫామ్ సివిల్ కోడ్ (ఉమ్మడి పౌరస్మృతి) ప్రధాన ధ్యేయమని అన్నారు. అయితే ఒక రోజు అనంతరం రెచ్చగొట్టే అంశాలపై జడ్జి చేసిన ప్రసంగాలు వైరల్ కావడంతో విపక్షాలు సహా పలు వర్గాల నుంచి వ్యతిరేకత రావడమే కాక విద్వేషపూరిత ప్రసంగం చేసిన జడ్జిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి.

మాధవ్ గాడ్గిల్‌కు 'చాంపియన్స్ ఆఫ్ ఎర్త్ అవార్డ్'

ఐరాస అత్యున్నత పర్యావరణ పురస్కారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 10: ఐక్యరాజ్యసమితి (ఐరాస) అత్యున్నత పర్యావరణ పురస్కారం 'చాంపియన్స్ ఆఫ్ ఎర్త్ అవార్డ్'కు భారత్‌కు చెందిన ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త మాధవ్ గాడ్గిల్ (82) ఎంపికయ్యారు. 2024 ఏడాదికి సంబంధించి అవార్డ్ గ్రహీతల జాబితాను ఐరాస మంగళవారం విడుదల చేసింది. ప్రపంచంలోనే అత్యంత జీవ వైవిధ్యాన్ని కలిగిన పశ్చిమ కనుమల్లో పర్యావరణ పరిరక్షణకు ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ పురస్కారానికి ఐరాస ఎంపికచేసింది. ఈ ఏడాది అవార్డు గ్రహీతల్లో భారత్ నుంచి మాధవ్ గాడ్గిల్ ఒక్కరికే చోటు దక్కింది. గతంలో కేంద్రం ఏర్పాటుచేసిన ప్యానెల్‌కు మాధవ్ గాడ్గిల్ నేతృత్వం వహించారు. పురస్కారానికి ఎంపిక కావటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

వారానికి 4 రోజులే పని!

జపాన్ ప్రభుత్వం కొత్త విధానం

పిల్లల్ని కనేందుకు ఆఫర్లు

టోక్యో: దేశంలో జననాల రేటును పెంచేందుకు జపాన్ ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతున్నది. వారానికి నాలుగు రోజుల పని దినాలను అమలు చేయాలని నిర్ణయించింది. దీని వల్ల క్షీణిస్తున్న సంతానోత్పత్తి సమస్యను ఎదుర్కోవచ్చని ప్రభుత్వం భావిస్తున్నది. జపాన్‌ను ప్రస్తుతం వృద్ధ జనాభా సంఖ్య ఆందోళనకు గురిచేస్తున్నది. దేశ జనాభా మొత్తంగా తగ్గుతున్నప్పటికీ 65 ఏండ్లు పైబడిన వృద్ధులు దేశంలో 29.3%మంది ఉండడం ప్రభుత్వాన్ని ఆందోళనపరుస్తున్నది. కొత్త విధానం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు వారానికి 3 రోజులు కుటుంబంతో గడపవచ్చు. టోక్యో మహిళా గవర్నర్ యురికో కొయికే ఈ ఆలోచనను అమలు చేయనున్నారు.

'విల్లో' తో కంప్యూటింగ్ విప్లవం

- గూగుల్ క్వాంటమ్ చిప్ ఆవిష్కరణ
- సూపర్ కంప్యూటర్ల బలాదూర్



న్యూయార్క్, డిసెంబర్ 10: క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో గూగుల్ సరికొత్త విప్లవాన్ని సృష్టించింది. 'విల్లో' పేరుతో కొత్త క్వాంటమ్ చిప్‌ను ఆవిష్కరించింది. ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న వేగవంతమైన సూపర్ కంప్యూటర్ల కంటే ఇది గణనీయమైన వేగంతో పని చేస్తుందని గూగుల్ పేర్కొన్నది. కంప్యూటింగ్‌లో ఎర్రర్‌లను తగ్గించడంతో పాటు వేగాన్ని భారీగా పెంచడం 'విల్లో' ప్రత్యేకత అని ప్రకటించింది. కంప్యూటర్ల వేగాన్ని పరీక్షించేందుకు ప్రమాణంగా పేర్కొనే రాండమ్ సర్క్యూట్ సాంప్లింగ్(ఆర్‌సీఎస్) లెక్కను ఇది కేవలం ఐదు నిమిషాల లోపే పూర్తి చేసింది. ఇదే లెక్క ప్రపంచంలోనే వేగవంతమైన సూపర్ కంప్యూటర్ చేయడానికి 10 సెప్టిల్లియన్ సంవత్సరాలు పడుతుంది. సెప్టిల్లియన్ సంవత్సరాలు అంటే మన విశ్వం వయసు కంటే ఎక్కువ. సంక్లిష్టమైన గణిత సమస్యలను సంప్రదాయ కంప్యూటర్ వ్యవస్థల కన్నా వేగంగా క్వాంటమ్ ప్రాసెసర్లు పరిష్కరించగలవని విల్లో నిరూపించిందని గూగుల్ పేర్కొన్నది. అమెరికాలోని శాంటా బర్బరలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రంలో విల్లోను గూగుల్ అభివృద్ధి చేసింది. సంప్రదాయ కంప్యూటర్ల ద్వారా చేయలేని అల్గారిథంలను నిర్వహించడంలో విల్లో కీలక అడుగు అని ఈ సందర్భంగా గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు. సాంకేతిక పురోగతి, సామాజిక ప్రయోజనంలో కొత్త యుగానికి విల్లో మనల్ని మరింత చేరువ చేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన చేసిన పోస్ట్‌కు టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ స్పందిస్తూ..'అద్భుతం' అని బదులిచ్చారు.

భూమికి సత్తువనిచ్చే ప్లాస్టిక్!

- పర్యావరణ కాలుష్యానికి చెక్
- జపాన్ పరిశోధకుల ఆవిష్కరణ

టోక్యో: పర్యావరణ హితకరమైన ప్లాస్టిక్ తయారీలో జపాన్ శాస్త్రవేత్తలు విప్లవం సృష్టించారు. సముద్రపు నీటిలో కలిసి, కొద్ది గంటల్లోనే ఈ ప్లాస్టిక్ కరిగిపోతుంది. దీనిని ఆర్ ఐకేఈఎన్ సెంటర్ ఫర్ ఎమర్జెంట్ మ్యాటర్ సైన్స్ పరిశోధకులు అభివృద్ధి చేశారు. ఈ ప్లాస్టిక్‌ను ప్యాకేజింగ్ నుంచి మెడికల్ డివైసెస్ వరకు అన్ని రకాల వస్తువుల తయారీకి ఉపయోగించవచ్చు. వేర్వేరు పరిశ్రమల్లో వాడటానికి సురక్షితమైన, విషరహిత పదార్థాలతో దీనిని తయారు చేశారు. సాధారణ ప్లాస్టిక్స్ ఈ విధంగా కరగాలంటే వందల సంవత్సరాలు పడుతుంది. జపాన్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన ప్లాస్టిక్ సముద్ర జలాల్లో కొద్ది గంటల్లోనే కరిగిపోతుంది. భూమిలో కలిస్తే 10 రోజుల్లో క్షీణిస్తుంది.

లింగాయత్‌ల కోటా పోరు హింసాత్మకం

కర్ణాటకలో నిరసనకారులపై పోలీసుల లాఠీచార్జి

బెంగళూరు: కర్ణాటకలో తమకు రిజర్వేషన్ కోటాను పెంచాలని కోరుతూ లింగాయత్ పంచమశాలి శాఖ మఠాధిపతి బసవజయ మృత్యుంజయ స్వామీజీ సారథ్యంలో నిరసనకారులు చేపట్టిన ఆందోళన మంగళవారం బెళగావిలో హింసాత్మకంగా మారింది. శీతాకాల సమావేశాలు జరుగుతున్న అసెంబ్లీని ముట్టడించేందుకు నిరసనకారులు ప్రయత్నించగా వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జి చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చని పక్షంలో అసెంబ్లీని దిగ్బంధిస్తామని హెచ్చరిస్తూ ఆందోళనకారులు విధాన్ సౌధకు బయల్దేరడంతో వారిని అడ్డుకునేందుకు పోలీసులు బలప్రయోగం చేశారు. బీజేపీ నాయకులతోపాటు స్వామీజీని పోలీసులు ముందస్తు కస్టడీలోకి తీసుకున్నారు. ప్రభుత్వ వాహనాలతోపాటు ఎమ్మెల్యేలకు చెందిన వాహనాలను సైతం నిరసనకారులు ధ్వంసం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు అనుకూలంగా పనిచేసిన పంచమశాలి శాఖకు ప్రస్తుతం ప్రభుత్వ విద్యా సంస్థలు, ఉద్యోగాలలో 5 శాతం రిజర్వేషన్ ఉంది. దీన్ని 15 శాతానికి పెంచాలని వారు ఆందోళన చేపట్టారు.

ఈవీఎంలు వద్దు!

మహారాష్ట్రలో మరో గ్రామం తీర్మానం

పుణె: ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఈవీఎంల వినియోగంపై దేశ వ్యాప్తంగా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్న క్రమంలో తమకు ఈవీఎంలు వద్దు, బ్యాలెట్ పేపరే కావాలంటూ మరో గ్రామం డిమాండ్ చేసింది. ఇక ముందు గ్రామంలో జరిగే ఏ ఎన్నిక అయినా బ్యాలెట్ పేపర్ ద్వారానే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మహారాష్ట్ర సతారా జిల్లాలోని కొలేవాడి గ్రామ సభ తీర్మానించింది. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు డిసెంబర్ 2న ఈ తీర్మానం చేసినట్టు సర్పంచ్ భర్త మంగళవారం తెలిపారు.

ఈవీఎంల ట్యాంపరింగ్‌పై సుప్రీంకు ఇండియా కూటమి

న్యూఢిల్లీ: ఇటీవల జరిగిన హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో అనూహ్య పరాజయం పొందిన ఇండియా కూటమి.. ఈవీఎంల రిగ్గింగే తమ ఓటమికి ప్రధాన కారణమని భావిస్తున్నది. ఈవీఎంల్లో అనేక అవతవకలు జరిగినట్టు కూటమి ఆరోపించింది. అయితే దీనిని ఈసీ తిరస్కరించింది. దానితో సంతృప్తి చెందని కూటమి నేతలు ఈవీఎంల అవకతవకలపై సుప్రీం కోర్టును ఆశ్రయించనున్నారు. శుక్రవారం లోగా దీనిపై పిటిషన్‌ను వేస్తారని కూటమి నేతలు తెలిపారు.

భార్య వేధింపులపై 24 పేజీల సూసైడ్ నోట్

బెంగళూరులో యూపీ టెకీ ఆత్మహత్య

బెంగళూరు, డిసెంబర్ 10: భార్య, ఆమె కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక ఉత్తరప్రదేశ్‌కు చెందిన 34 ఏండ్ల టెకీ బెంగళూరులో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి 24 పేజీల సుదీర్ఘమైన సూసైడ్ నోట్‌ను, 1.5 గంటల వీడియోను అతడు రికార్డ్ చేశాడు. తన భార్య, ఆమె కుటుంబ సభ్యులు తనపై తప్పుడు కేసులు బనాయించి వేధిస్తున్నారని అతడు వెళ్లగక్కిన ఆవేదన సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. పోలీసుల కథనం ప్రకారం.. మృతుడు అతుల్ సుభాశ్ సోమవారం తన నివాసంలో ఉరేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. ఈ తీవ్రమైన నిర్ణయం తీసుకోవడానికి ముందు అతడు తన సూసైడ్ నోట్, వీడియోను పలువురికి ఈ-మెయిల్ చేశాడు. తాను సభ్యుడిగా ఉండే ఎన్జీవో వాట్సప్ గ్రూప్‌లోనూ షేర్ చేశాడు. 'న్యాయం బకాయి ఉంది' అన్న ప్లకార్డును తన ఇంట్లో వేలాడదీశాడు. సూసైడ్ నోట్‌లో తన భార్యతో కొనసాగుతున్న వైవాహిక బంధ వివాదం గురించి పేర్కొన్నాడు. భరణం కోసం తమ నాలుగేండ్ల కొడుకును తన భార్య తనపైకి అస్త్రంగా ప్రయోగించిందని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ కుటుంబ న్యాయ స్థానంలో తనపై తన భార్య కుటుంబం పెట్టిన కేసుల్లో హత్య, అసహజ శృంగారం, భరణం కోసం నెలకు రూ.2 లక్షల డిమాండ్ ప్రధానమైనవని వెల్లడించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, టెకీ ఆత్మహత్య నేపథ్యంలో 'మెన్‌టూ' అన్నది ఎక్స్‌లో ట్రెండింగ్‌గా మారింది. చట్టాలన్నీ మహిళలకు అనుకూలంగానే ఉన్నాయని నెటిజన్లు పోస్టులు పెట్టారు.

సింగరేణిలో ఉద్యోగం అదృష్టం

రెబ్బెన, డిసెంబర్ 10 : సింగరేణిలో ఉద్యోగం దొరకడం అదృష్టమని, కొత్తగా ఉద్యోగంలో చేరే యువతీయువకులు నిబద్ధతో విధులు నిర్వహించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ సూచించారు. గోలేటిటౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మెడికల్ ఇన్‌వాలిడేట్ అయిన ఎడుగురు ఉద్యోగుల వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. ఏరియా ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనీయర్ పీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియా టింబర్ యార్డ్ ఇన్‌చార్జిగా బదీలీపై వెళ్తున్న బెల్లంపల్లి ఏరియా ఖైర్‌గూడ ఓసీపీలో సేఫ్టీ అఫీసర్ రాజేశ్వర్‌రావును జీఎం సన్మానించారు. ఏరియా ఎస్‌వోటూజీఎం రాజమల్లు, ఏరియా ఇంజనీర్ భీంరావుజాడే, పీఈ వీరన్న, మేనేజర్ శంకర్, వేల్ఫేర్ అఫీసర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌ల ప్రారంభం

శ్రీరాంపూర్, డిసెంబర్ 10 : శ్రీరాంపూర్ ఆర్కే 8 డిస్పెన్సరీలో యాజమాన్యం నూతనంగా ఏర్పాటు చేసిన 2 అంబులెన్స్‌లను మంగళవారం జీఎం సుర్యనారాయణ ప్రారంభించారు. కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యం కృషిచేస్తుందన్నారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఏజీఎం మురళీధర్, డీవైజీఎం అరవిందరెడ్డి, ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, డీవైజీఎం చిరంజీవులు, ఆనంద్‌కుమార్, పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, డీవైసీఎంవో డాక్టర్ రమేశ్‌బాబు, డాక్టర్ వేదవ్యాసు పాల్గొన్నారు.

బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 10 : కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ఆక్కల రమేశ్ డిమాండ్ చేశారు. బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీసీసీ కార్నర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి నాయకులు వినతిపత్రం అందజేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లాలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఎన్నికల్లో గెలిచి ఏడాది పూర్తయినా బీసీ సబ్‌ప్లాన్‌పై కార్యాచరణ చేపట్టడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాఖపురి భీమ్‌సేన్, మాదనవోయిన రాజన్న యాదవ్, గోలివాడ వంశీ, షేక్ సల్మాన్, ఆకుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపించాలి

చింతలమానేపల్లి,డిసెంబర్ 10 : జీవో 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను వెంటనే వారి స్థానిక జిల్లాలకు పంపించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోయం ఇందురావు అన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 317 జీవోపై సబ్ కమిటీలతో కాలయాపన చేయకుండా రిపోర్ట్‌ను వెంటనే తెలియపర్చి, ఉపాధ్యాయులందరినీ వారి స్థానిక జిల్లాలకు పంపించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ, ఏఆర్ఎస్, కేజీబీవీ వివిధ గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న సీఆర్టీ పార్ట్‌టైం ఉపాధ్యాయులందరికీ మినిమం టైమ్స్ స్కేల్ వర్తింపచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ గౌడ్, రాకేశ్, సచిన్, రవికుమార్, బారికరావు, ప్రశాంత్ పాల్గొన్నారు.

చదువులతో పాటు క్రీడల్లో రాణించాలి

కలెక్టర్ కుమార్ దీపక్

సీసీసీ నస్పూర్ : క్రీడాకారులతో కలెక్టర్ కుమార్ దీపక్, జీఎం సూర్యనారాయణ

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 10 : విద్యార్థులు చదువులతో పాటు, క్రీడల్లోనూ రాణించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. సీసీసీ నస్పూర్‌లోని సింగరేణి ప్రాణహిత స్టేడియంలో మంగళవారం మున్సిపాలిటీస్థాయి సీఎం కప్ పోటీలు నిర్వహించారు. నస్పూర్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కలెక్టర్, శ్రీరాంపూర్ ఏరియా జీఎం సూర్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ సుర్కిళ్ల వేణు, డీవైఎస్‌వో రాజ్‌వీర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గెల్లు రజిత, కమిషనర్ చిట్యాల సతీశ్, కౌన్సిలర్లు తోట శ్రీనివాస్, బొద్దున సంధ్యారాణి, ఎంఈవో దామోదర్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ సుగుణాకర్, ట్రస్మా నాయకులు రేగళ్ల ఉపేందర్, బత్తిని దేవన్న, మైదం రామకృష్ణ, ఊట్ల సత్యనారాయణ, అంబాల రాజ్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

తాండూర్, డిసెంబర్ 10 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి కటకం అంజయ్య, తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ వీవీఆర్‌కేడీ ప్రసాద్, ఎంఈవో ఎస్ మల్లేశం, ఎంపీవో అనిల్ కుమార్, తాండూర్, మాదారం ఎస్ఐలు కిరణ్ కుమార్, సౌజన్య, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, మండలంలోని నాయకులు, పీఈటీలు, ఉపాధ్యాయులు, కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెబ్బెన, డిసెంబర్ 10 : గోలేటిటౌన్‌షిప్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఎంపీడీవో శంకరమ్మ పోటీలను ప్రారంభించారు. ఎంఈవో వెంకటేశ్వర్, గోలేటి మాజీ సర్పంచ్ పోటు సుమలత, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంపత్, ఉపాధ్యక్షుడు బోగే ఉపేందర్, యోగా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలేఖ్య, హెచ్ఎం రవితేజ, ఎస్సీ, ఎస్టీ టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి చరణ్‌దాస్, పంచాయతీ కార్యదర్శి మురళీధర్ పాల్గొన్నారు.

కౌటాల, డిసెంబర్ 10 : మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ఎంఈవో గావుడే హన్మంతు ప్రారంభించారు. ఎంపీవో మహేందర్ రెడ్డి, ఇన్‌చార్జి హెచ్ఎం శ్యాంరావ్, తలోడి హెచ్ఎం ఎంఎల్ రాజు, కార్యదర్శి సాయి కృష్ణ, పీడీలు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులున్నారు.

దండేపల్లి, డిసెంబర్ 10 : దండేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ పోటీలను మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్ ప్రారంభించారు. తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో ప్రసాద్, ఎంఈవో చిన్నయ్య, ఎస్ఐ ఉదయ్‌కిరణ్, నాయకులు గడ్డం త్రిమూర్తి, ముత్యాల శ్రీనివాస్, హెచ్ఎం శ్రీనివాస్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిబద్ధతతో విధులు నిర్వహించాలి

మందమర్రి కేకే 5గనిపై ప్రతిజ్ఞ చేసున్న అధికారులు, కార్మికులు

రెబ్బెన : గోలేటి జీఎం కార్యాలయంలో మాట్లాడుతున్న బెల్లంపల్లి జీఎం శ్రీనివాస్

మందమర్రి, డిసెంబర్ 10 : గనిలో ఉద్యోగలందరూ తమకు కేటాయించిన పనులను నిబద్ధతతో నిర్వహించాలని, నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడం సులభతరమవుతుందని మందమర్రి ఏరియా జీఎం, మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీ చైర్మన్ జీ దేవేందర్ అన్నారు. ఏరియాలోని కేకే-5 గనిపై మంగళవారం మొదటి, రెండో షిఫ్టుల్లో నిర్వహించిన మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీ సభ్యులు ఎస్‌వోటూ జీఎం విజయ్ ప్రసాద్, డీజీఎం(ఈ అండ్ ఎం) వై వెంకటరమణ, డీజీఎం(ఎఫ్ అండ్ ఏ) ఆర్‌వీఎస్‌ఆర్‌కే ప్రసాద్, డీజీఎం(ఐఈడీ) రాజన్న, డీవైపీఎం ఎండీ ఆసీఫ్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, కేకే 5గని మేనేజర్ ప్రవీణ్ వీ ఫాటింగ్, రక్షణాధికారి రమేశ్, సంక్షేమాధికారి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, డిసెంబర్ 10 : గోలేటి జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో జీఎం శ్రీనివాస్ మల్టీ డిపార్టుమెంటల్ సమావేశం నిర్వహించారు. ఖైర్‌గూడ పీవో మచ్చగిరి నరేందర్, ఏరియా ఇంజినీర్ భీంరావుజాడే, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తడవకుండా జాగ్రతలు తీసుకోవాలి

దహెగాం, డిసెంబర్ 10 : అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు చర్యలు తీసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు, కల్వాడ కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. కొనుగోళ్ల వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దామెర కవిత, ఎంపీడీవో రాజేందర్, ఏపీఎం చంద్రశేఖర్, ఏఈవో వంశీకృష్ణ, సీసీ కొడిపె మల్లేశ్, ఇన్‌చార్జి సీఈవో తుమ్మిడ నారాయణ, కల్లాల ఇన్‌చార్జి గురుజాల జీవన్, తదితరులు పాల్గొన్నారు.

కౌటాల, డిసెంబర్ 10 : వరి కొనుగోలు కేంద్రాల్లో వడ్లనుకొనే సమయంలో నాణ్యతా ప్రమాణాలను తప్పకుండా పాటించాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. మండలంలోని సాండ్‌గాంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ పుష్పలత, ఏఈవో సిద్ధు, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

చింతలమానేపల్లి, డిసెంబర్ 10 : చింతలమానేపల్లి మండలంలోని రవీంద్రనగర్‌లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ డేవిడ్ సందర్శించారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట ఏఈవో శ్